[redacted]

విషయము నంబరు :- 566 :

విషయము :- బాలచెరువు రోడ్డు, వెరగంటావాడ వద్ద గృహ సముదాయ నిర్మాణము.

బాల చెరువు రోడ్డు, వెరగంటావాడ వద్ద ఔత్సాహిక స్థల కొనుగోలుదారుల ధన సహాయముతోను మరియు హడ్కో ఋణ సహాయముతోను ఎ.29.24 సెంట్లు విస్తీర్ణములో ఒక గృహ సముదాయము నిర్మాణము చేయుటకు ఉద్దేశించిరి. అందులకు గాను స్థల ఉపయోగ పడటమును మొత్తము హెక్టరు 4కు ఇంతకు ముందు ఉద్దేశించిన సివిల్ టౌనుషిప్ నమూనాకు సరిపడునట్లు తయారు చేసిరి. మొత్తము రూ.377.16 లక్షలు ఖర్చు కాగల 460 నివాస గృహములను ఉద్దేశించిరి.

1. ఎక్కువ వేతనములు గల వారికి 'ఏ' మరియు 'బి' తరహా గృహములు స్వయం ధన సహాయముతో మొసాయిక్/కడప స్లాబ్‌లతో గచ్చులు మరియు ఇతర ఫిట్టింగులతోను.

2. 'సి' తరహా గృహములను (ఎ) స్వయం ధన సహాయముతోను, హెచ్.ఐ.జి.కి నిర్ణయించిన హెచ్చు స్థాయితోను.
(బి) హడ్కో నమూనాతో హెచ్.ఐ.జి వారి అవసరములకు వర్తించు తరహా గృహములు రెడ్ ఆక్సైడ్ గచ్చులతోను ఏపిఎస్ఇబి తరహా సానిటరీ ఫిట్టింగులతోను ఫినిషింగులు అగును.

3. 'డి' తరహా గృహములు హడ్కో ధన సహాయముతో తక్కువ వేతనముల వారికి ఎకనమిక్ సర్వీసు ఫెసిలిటీస్‌తోను ఫినిషింగ్స్‌తోను కట్టుటకు ఉద్దేశించిరి.

భవనము ఖరీదు (స్థల ఖరీదుతో కలసి) స్థల కొనుగోలుదారులనుండి నాలుగు వాయిదాలలో అనగా, ప్లింత్, లింటల్, రూఫ్ స్లాబ్ మరియు ఫినిషింగు లెవెల్‌తో సేకరింతురు. మొదటి 25 శాతము వాయిదా, పని మొదలు పెట్టుటకు ముందు ధరావత్తుగా వసూలు పని మొదలు పెట్టుటకు ముందు ధరావత్తుగా వసూలు చేయుదురు. డి తరహా గృహములు కట్టుటకు హడ్కో వారి నుండి ఋణము తెచ్చి కట్టుటకు ఉద్దేశించిరి. సవివరమైన ప్రాజెక్టు నోటు దీనితో జతపరచబడ మైనది.

విశాఖపట్టణ నగరాభివృద్ధి సంస్థ వారి ఉద్దేశము ఆమోదింప వలసినదిగా కోరడ మైనది.

566 ఆమోదించబడ్డ దైనది.

25/7